నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
11 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

ఉమ్మడి గుంటూరుజిల్లా నుండి బాపట్ల, పల్నాడు కొత్త జిల్లాలు. ఆవిర్భవించాయి. జిల్లాలను మార్చారే తప్ప వివిధ ప్రభుత్వ విభాగాల్లో పాతుకుపోయిన అవినీతి నిర్మూలించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో చిన్న పని కి వెళ్ళినా చేతులు తడపందే పనులు కావడం లేదు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల అండదండలను చూసుకొని దిగువ స్థాయి సిబ్బంది వరకు జలగల్లా మారి డబ్బు కోసం పేదల రక్తాన్ని పీలుస్తున్నారు. జిల్లాలు మారినా అన్ని శాఖల్లో అవినీతి పాతదే. ప్రతి పనికీ కమీషన్లే. కొత్త పాలనా యంత్రాంగంలో కూడా అవినీతి యథేచ్ఛగా సాగుతోంది.అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఇదే తీరు నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు వస్తేనే ఏసీబీ స్పందిస్తోందని, లేకపోతే పట్టించుకోవడం లేదనే వాదన కూడా ఉంది. ఈ అవినీతికి అంతేమైనా ఉందా? అనే చర్చ సాగుతోంది..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**





- ప్రతి శాఖలో అవినీతి కంపు
- ఫిర్యాదు చేస్తేనే ఏసీ బీ దాడులు
- కాసులిస్తే నే పనులు
- మీరు మారరా?

# లంచావతారం..

ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేనే ఏసీబీ అధికారులు దాడి చేసే పరిస్థితికి వచ్చారు. అనేక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు పెద్ద ఎత్తున లంచాలకు పాల్పడుతూ ఆ శాఖ ప్రతిష్టకు తీరని మచ్చ తెస్తున్నారు .ఎక్కడైనా ఏసీబీ అధికారుల వలకు చిక్కితే శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు. దీనికి కారణం చట్టంలో ఉన్న లోపాలే. ఒక అధికారి ఎన్నిసార్లు ఏసీబీకి చిక్కనా ఆ ఉచ్చు నుంచి బయట పడ్డాక మళ్లీ అదే శాఖ లో పదోన్నతులు పొంది దర్జాగా కొనసాగుతున్నారు. దీంతో అవినీతి నిరోధక శాఖ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. గత పదేళ్ల నుంచి పరిశీలిస్తే ఏసీబీకి చిక్కిన ఎంత మంది అధికారులకు, సిబ్బందికి శిక్షణ పడ్డాయో వారికే తెలియాలి. ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ సిబ్బంది కేసు నుంచి బయటపడడానికి బాధితులతో సాక్షులతో, రాజీ పడుతున్నారు. దీనికి కొంతమంది ఉన్నతాధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో పట్టాదారు పాసు పుస్తకాల కోసం కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు ఎంతో మంది ఉన్నారు. పైసలిస్తేనే పాస్ పుస్తకం ఇస్తామంటూ వీఆర్ఓ మొదలు రెవెన్యూ అధికారి వరకు బేరాలు పెట్టి లంచాల కోసం చేతులు చాస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు ఫిర్యాదు చేసినా వారికి రెవెన్యూ కార్యాలయాల్లో కాకుండా వీఆర్వోలు అడ్డుపడుతున్నారు. జిల్లాలో వందలాదిమంది పాసుపుస్తకాల కు దరఖాస్తు చేసుకుని వాటి కోసం ఎదురు డబ్బులు ఇస్తే పాస్ పుస్తకం ఇస్తున్నారు లేదంటే రోజుల తరబడి వీఆర్వోలు, సిబ్బంది, రెవెన్యూ కార్యాలయం అధికారులు తమ చుట్టూ రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది తనిఖీ చేస్తే జువా వ్యాప్తంగా అనేక పాస్ పుస్తకాలు బయటపడతాయని కొంతమంది రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని, మ్యూటేషన్ జరగడం లేదని రైతులు ఏసీబీ అధికారులకు గతంలోఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇటీవల జిల్లాలోని , గుంటూరు, తెనాలి, నరసరావుపేట, పొన్నూరు, మంగళగిరి తో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువగా జరుగుతోందని, డాక్యుమెంటు రైటర్లు అధికారులకు ముడుపులు ముట్టచెప్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీబీ అధికారులు దాడులు చేయాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా ప్రజలు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు చేస్తుందని, లేకపోతే అంతా సవ్యంగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారని అనుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లినపుడు అ?ధికారుల తీరుతో విసుగు చెందిన వారు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీలో కదలిక వస్తోం ది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న చిన్నాచితక సిబ్బందిపై ఏసీబీ దాడులు మిగతా 3వ పేజీలో

## మెగా డీఎస్సీపై మొదటి సంతకం

### ఏపీలో 39 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గతేడాది జులైలో లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2023 జులై 31న లోక్‌సభలో ఒక ప్రశ్నకు అప్పటి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి సమాధానం ఇచ్చారు. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు 2022-23లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 20021-22లో 38,191 ఉపాధ్యాయ పోస్టులు, 2020-21లో 22,609 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. బుధవారమే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉండటంతో విద్యా శాఖ అప్రమత్తమైంది. ఖాళీ పోస్టుల వివరాలు పంపాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్లో 6,100 పోస్టులు ఉన్నాయి. అయితే తాజాగా 30 వేల ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.





## పెమ్మసాని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ కేటాయింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్లు శాఖ సహాయ మంత్రి. శాఖను కేటాయించారు. పెమ్మసాని చంద్రశేఖర్. ఆదివారం కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం ప్రధానమంత్రి నివాసంలో కేంద్ర మంత్రివర్గం సమావేశం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖలు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి శాఖల కేటాయింపు ఉత్తర్వులు నిలబడ్డాయి. తనకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కేటాయించేందుకు కృషి చేసిన నారా చంద్రబాబునాయుడుకు, కూటమి నేతలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు.

## లోకేశ్ రెడ్‌బుక్ రియాలిటీ..

### ఐపీసీ సెక్షన్ల పవరేంటో చూపిస్తాం: పట్టాభిరామ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన పార్టీ తెదేపా అని ఆ పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. వైకాపా అధికారంలో ఉండగా కూటమి పార్టీలంతా కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని చేపట్టాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బతికించామన్నారు. అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. వైకాపా నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హింసను తెదేపా ప్రేరేపించదు**

“రాష్ట్రంలో ఎక్కడా భౌతిక దాడులు జరగవు. హింసను తెదేపా ప్రేరేపించదు. నారా లోకేశ్ రెడ్ బుక్ రియాలిటీ. ఐపీసీ సెక్షన్ల పవరేంటో చూపిస్తాం. రెడ్‌బుక్‌లో పేర్లు నమోదైన పిల్ల సైకోలు, మిగతా 3వ పేజీలో



# APPSC, TSPSC గ్రూప్-1, 2 సైన్స్ & టెక్నాలజి

1. ఘన వ్యర్థపదార్థాలను అధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది
 1. మహారాష్ట్ర 2. ఉత్తరప్రదేశ్
 3. మధ్యప్రదేశ్ 4. ఏదీకాదు
2. భారత్ ప్రతి సంవత్సరం ఎన్ని మిలియన్ టన్నుల వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది?
 1. 62 మిలియన్ టన్నులు
 2. 67 మిలియన్ టన్నులు
 3. 60 మిలియన్ టన్నులు
 4. 57 మిలియన్ టన్నులు
3. మనదేశంలో ప్రతి ఏటా ఎన్ని టన్నుల పంటల యొక్క అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి?
 1. 50 కోట్ల టన్నులు
 2. 70 కోట్ల టన్నులు
 3. 40 కోట్ల టన్నులు
 4. 30 కోట్ల టన్నులు
4. మానవుని యొక్క వ్యర్థాలు కణజాలాలు అవయవాలు మరియు జంతు వ్యర్థాలు, ప్రయోగశాల వ్యర్థాలను ఏ రకమైనటువంటి డబ్బాలలో నిలువ చేయడం జరుగుతుంది?
 1. ఎరుపురంగు డబ్బాలు
 2. పసుపురంగు డబ్బాలు
 3. తెలుపు రంగు డబ్బాలు
 4. నీలిరంగు డబ్బాలు
5. WEEE యొక్క విస్తరణ రూపం?
 1.Waste from Electrical and Electronic Equipment
 2.Waste from Electronic and Electrical Equipment
 3. Waste from Electronic Engines and Equipment
 4. None
6. క్రింది వాక్యాలలో సరైన వాక్యాన్ని గుర్తించండి?
 1. ఫ్లోరోసిస్, డయేరియా, విరేచనాల వ్యాధులు సంక్రమణ అనేది ఘనవ్యర్థాల నిర్వహణ లోపం వల్ల కలుగుతాయి.
 2.ఘనవ్యర్థాల నిర్వహణ లోపం వల్ల సూక్ష్మజీవులు వ్యాప్తి చెందడం జరుగుతుంది.
 1. 1 & 2 సరైనవి 2. 1 మాత్రమే
 3. 2 మాత్రమే 4. ఏదీకాదు
7. సహజంగా మనదేశంలో ఎంతశాతం మీథేన్ ల్యాండ్ ఫిల్లింగ్ వల్ల విడుదల కావడం జరుగుతుంది?
 1. 20% 2. 30%
 3. 40% 4. 50%
8. అంతర్జాతీయ పునఃచక్రియ దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?
 1. మే 17 2. మే 24
 3. జూన్ 17 4. జూన్ 24
9. ప్రపంచంలో సముద్ర వ్యర్థాలను అధికంగా విడుదల చేస్తున్న దేశం?
 1. చైనా 2. అమెరికా
 3. భారత్ 4. జపాన్
10. 1986 పర్యావరణ పరిరక్షణ చట్టానికి అదనంగా 2011 యొక్క ఇ-వేస్ట్ నియమాలు ఎప్పటినుండి అమలులోనికి రావడం జరిగింది?
 1. మే 2012 2. జూన్ 2012
 3. జూలై 2014 4. ఆగష్టు 2014
11. ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియమాలు 2022 ప్రకారం ఎలక్ట్రానిక్ వస్తువులు ఉత్పత్తిదారులు తమ ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఎంత శాతం సేకరించి రీసైకిల్ చేయబడేలా చర్యలు చేపట్టాలి?
 1. 40% 2. 50%
 3. 60% 4. 70%
12. ఎలక్ట్రానిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ రూల్స్ 2018 ప్రకారం సరికాని జతను గుర్తించండి?
 1. 2017-2018 : 10%
 2. 2018-2019 : 20%
 3. 2019-2020 : 30%
 4. 2020-2021 : 40%
13. యుఎన్ ఆధ్వర్యంలో జెనీవాలో 2019లో జరిగిన సదస్సులో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్లాస్టిక్ ఒప్పందంపై ఎన్ని దేశాలు తమ ఆమోదాన్ని తెలపడం జరిగింది?
 1. 193 2. 186
 3. 175 4. 157
14. ప్లాస్టిక్ బ్యాగ్ మరియు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని ప్రపంచంలో మొదటిగా నిషేదించిన దేశం?
 1. ఫ్రాన్స్ 2. జర్మనీ
 3. అమెరికా 4. ఫిన్లాండ్
15. ఐక్యరాజ్యసమితి యొక్క నాల్గవ గ్లోబల్ ఈ వేస్ట్ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తి డాక్యుమెంట్ చేయబడిన ఈ వేస్ట్ రీసైక్లింగ్ కంటే ఎన్ని రెట్లు వేగంగా పెరుగుతుంది?
 1. 5 రెట్లు 2. 7 రెట్లు
 3. 4 రెట్లు 4. 2 రెట్లు
16. 2020లో వ్యర్థ పదార్థాల నిర్వహణకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యక్ష వ్యయం ఎన్ని బిలియన్లుగా అంచనా వేయడం జరిగింది?
 1. 252 బిలియన్లు 2. 352 బిలియన్లు
 3. 452 బిలియన్లు 4. 552 బిలియన్లు
17. స్వచ్ఛభారత్ అభియాన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కొలవడానికి న్యూఢిల్లీలో 'ఒన్ నెంబర్ ఒన్ కలర్ ఒన్ డిస్క్రిప్షన్' అనే ఉద్దేశ్యంతో ఏ సంవత్సరంలో నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రారంభించబడినది?
 1. సెప్టెంబరు 2013
 2. సెప్టెంబరు 2014
 3. సెప్టెంబరు 2016
 4. సెప్టెంబరు 2012
18. భారతదేశం కోసం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రోగ్రాంను సిఫార్సు చేసినటువంటి ఐఐటి ఏది?
 1. ఐఐటి ముంబై 2. ఐఐటి మద్రాసు
 3. ఐఐటి కాన్పూర్ 4. ఐఐటి ఢిల్లీ
19. ప్రపంచంలో అతిపెద్ద స్మోగ్‌టవర్ ఏ దేశంలో కలదు?
 1. అమెరికా 2. చైనా
 3. భారత్ 4. జపాన్
20. మినీ మేటా కన్వెన్షన్ భారత్ ఏ సంవత్సరంలో ఆమోదించింది?
 1. 2018 జూన్ 18
 2. 2019 జూలై 19
 3. 2018 ఆగష్టు 18
 4. 2019 సెప్టెంబరు 19
21. మానవుని శరీరంలో ఏ లోహం చేరటం వల్ల ఇటయ్-ఇటయ్ అనే వ్యాధి కలుగుతుంది?
 1. క్యాడ్మియం 2. సీసం
 3. మెర్క్యురీ 4. నైట్రేట్స్




22. జాతీయ నది సంరక్షణ కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది?
 1. 1995 2. 1985
 3. 1994 4. 1984
23. గంగా కార్యాచరణ ప్రణాళికని మొదటి దశలో ఎన్ని రాష్ట్రాలలో ప్రారంభించడం జరిగింది?
 1. 3 2. 7
 3. 4 4. 5
24. గంగా పునర్జీవనంలో పాల్గొనే ముఖ్యమైన మంత్రిత్వశాఖ
 1. పర్యాటక రంగం మంత్రిత్వ శాఖ
 2. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
 3. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
 4. పైవన్నీ సరైనవే
25. జాతీయ గంగా కౌన్సిల్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
 1. 2014 2. 2016
 3. 2018 4. 2020
26. జలశక్తి అభియాన్‌ను మొదటి దశలో ఏ ప్రాంతాలలో ప్రారంభించడం జరిగింది?
 1. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు
 2. తిరోగమనం పొందుతున్న రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు
 3. కేంద్రపాలిత ప్రాంతాలు మరియు కొన్ని రాష్ట్రాలు
 4. కొన్ని రాష్ట్రాలు మరియు నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
27. గోల్డెన్ రైస్ వాణిజ్య ఉత్పత్తిని ఆమోదించిన మొదటి దేశం?
 1. ఫిలిప్పైన్స్ 2. భారత్
 3. అమెరికా 4. రష్యా
28. ఏ సంవత్సరంలో భారత ప్రభుత్వం ధ్వనియొక్క అవధులను నిర్దేశిస్తూ నియమావళిని ప్రవేశపెట్టింది?
 1. 1990-91 2. 1991-92
 3. 1992-93 4. 1993-94
29. మైక్రోప్లాస్టిక్ అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించినవారు?
 1. రిచర్డ్ ఫెర్రో 2. రిచర్డ్ థాంప్సన్
 3. హెన్రీ మైఖెల్ 4. ఎవరూ కాదు
30. నేషనల్ రివర్ గంగా బేసిన్ అథారిటీని ఎప్పుడు ఏర్పాటు చేసారు?
 1. 2008 2. 2009
 3. 2013 4. 2017
14. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ & టెక్నాలజీ ఎక్కడ ఉంది?
 1. అహ్మదాబాద్-గుజరాత్
 2. బెంగుళూరు-కర్ణాటక
 3. హైదరాబాద్-తెలంగాణ
 4. వలైమల-కేరళ
15. జతపరచుము
 1. సెమీ కండక్టర్ లేబొరేటరీ ఎ.తిరువనంతపురం
 2. విక్రం సారాబాయ్ స్పేస్ సెంటర్ బి. మహేంద్రగిరి
 3. ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ సి. మొహాలి
 4. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డి. హైదరాబాద్
 1. 1-బి, 2-ఎ, 3-సి,4-డి
 2. 1-సి, 2-ఎ, 3-బి,4-డి
 3. 1-డి, 2-ఎ, 3-బి,4-సి
 4. 1-ఎ, 2-బి, 3-సి,4-డి
28. ఈ క్రింది వాటిలో సరికాని వాక్యం ఏది?
 ఎ.అంతరిక్షంలో అడుగు పెట్టిన మొట్టమొదటి జీవి-లైకా
 బి.అంతరిక్షంలో అత్యంత ఎక్కువ కాలం గడిపిన మహిళ – సునీతా విలియమ్స్
 సి.కల్పనా చావ్లా అంతరిక్షయానం చేసిన నౌక కొలంబియా
 డి. ప్రపంచంలో మొట్టమొదటి అంతరిక్ష కేంద్రం – స్కైలాబ్
 1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
 3. బి మాత్రమే 4. డి మాత్రమే

## ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని ప్రపంచంలో మొదటిగా నిషేధించిన దేశం?

జవాబులు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)3 | 2)1 | 3)1 | 4)2 | 5)1 | 6)1 |
| 7)1 | 8)1 | 9)1 | 10)1 | 11)3 | 12)4 |
| 13)2 | 14)1 | 15)1 | 16)1 | 17)2 | 18)3 |
| 19)2 | 20)1 | 21)1 | 22)1 | 23)1 | 24)4 |
| 25)2 | 26)1 | 27)1 | 28)2 | | |
| 29)2 | 30)2 | 31)4 | 32)2 | | |
| 33)4 | | | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# వీధి దీపాలన్నీ వెలిగేలా చర్యలు తీసుకోండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



## గుంటూరు కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వీధి దీపాలు అన్నీవెలిగేలా చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలకు సంబదించి ప్రజల నుండే అందే ఫిర్యాదులు 48 గంటల్లో పరిష్కారం చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో నగరంలో వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా, అవుట్ ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు తదితర అంశాలపై ఎస్.ఈ., ఈ.ఈ లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ల వారీగా ప్రతి వీధిలోని వీధి దీపాలు తప్పనిసరిగా వెలిగేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి దీపాల సమస్యల పై ప్రజల నుండి అందే ఫిర్యాదులను 48 గంటలలోగా పరిష్కారం చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవా లన్నారు. వీధి దీపాల మరమత్తులు, అవసరమైన మెటీరియల్ కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసి, ఎస్.ఈ. క్షేత్ర స్థాయిలో పరిశీలించి తమకు పంపాలన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కంప్లైంట్ సెల్ కి అందే ఫిర్యాదులు, వాటి వివరాలను ప్రతి రోజు తమకు నివేదిక ఇవ్వాలన్నారు. నగరంలో ప్రతి రిజర్వాయర్ నిర్దేశిత షెడ్యూల్ మేరకు శుభ్రం చేయాలని, త్రాగునీటి సరఫరాలో కలుషిత నీటి సరఫరాపై అందే ఫిర్యాదుల పట్ల తక్షణ స్పందన ఉండాలన్నారు. ఏఈల వారీగా ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరా సమయాల్లో శ్యాంపిల్స్ తీసి గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు.

ప్రస్తుతం వర్షాల సీజన్ ప్రారంభం అయినందున వర్షం నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా ఏఈలు పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని ప్రధాన ఔట్ ఫాల్ డ్రైన్ల జరుగుతున్న పూడికతీత పనులను ఈఈ లు నేరుగా పరిశీలించాలన్నారు. పూడిక సంపూర్ణంగా తీయకపోతే రానున్న వర్షాలకు డ్రైన్ లు పొంగి సమస్యలు వస్తాయన్నారు. పూడిక తీస్తున్న ప్రాంతాల్లో ముందు, తర్వాత ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు. పూడిక తీసే ప్రాంతాల్లో ఏమైనా ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్.ఈ. శ్యామ్ సుందర్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లంచావతారం..

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. పెద్ద చేపల పై వల వేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి ప్రజలు ఎవరైనా అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తేనే తప్ప సొంతగా దాడులు చేసిన సందర్భాలు లేవు. ఒకవేళ ఎవరైనా అవినీతి పై ఫిర్యాదు చేస్తే తే గోప్యంగా ఉంచాల్సిన ఏసీబీ కార్యాలయ సిబ్బంది ముందుగానే లీకులు ఇస్తున్నారని పలువురు చెబుతున్నారు.. అలాగని జిల్లాలో అవినీతి ఏమైనా తగ్గిందా? అంటే అదీ లేదు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎంత తీవ్రంగా ఉన్నదో ఫిర్యాదులే చెబు తున్నాయి.

**దాడులు చేస్తేనే..**

మండలానికో ఏసీబీ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదులకు దిశ యాప్ అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అవినీతి అంతం చేస్తామంటూ బీరాలు పలుకుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ మూడేళ్లలో అవినీతి గుర్తుకు వచ్చింది. అవినీతి లేని పాలన అందిస్తామని ప్రకటించారు. అవినీతిని నిర్మూలిస్తే అంతకంటే ఏం కావాలి? కానీ ఏసీబీకి అవినీతిపరుల చిట్టా తెలియదా? ఏ ఏ శాఖల్లో ఏ అధికారులు లంచాలు దిగమింగుతున్నారో సమాచారం లేదా? అసలు ఆ శాఖలపై నిఘా ఉందా? లంచాలు తీసుకునే వారికి భయం కలిగేలా ఏమైనా చేస్తున్నారా? అంటే సమాధానం లేదు. ఏసీబీ అధికారులు మాత్రం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఫిర్యాదు చేయడానికి నంబరు కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే దాడులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇంత చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప పట్టించుకోకపోతే ఏం లాభం అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**పని జరగాలంటే...**

అటు ఉమ్మడి జిల్లాలో గానీ, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో గానీ ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా చేతి చమురు వదలకుండా పని జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరికి ముట్ట జెప్పాల్సింది వారికి ఇవ్వకపోతే పని కావడం లేదని అంటున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఈ తీరు ఎక్కువ. చిన్న పని దగ్గరి నుంచి పట్టాదారు పాసు పుస్తకాల వరకు ప్రతి దానికి ఓ రేటు. అది ఇవ్వకోపోతే సంవత్సరాలు గడిచినా పని జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. కింది నుంచి పై దాకా ప్రతి ఒక్కరి చేయి తడపాల్సిందే. వ్యవసాయ భూముల పాసు పుస్తకాలకు ఎకరానికి ఇంత అని లెక్కగట్టి తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొన్ని చోట్ల ఏసీబీ అధికారులు దాడులు చేసినపుడు పల్నాడు ప్రాంతంలో అనేక తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ కాని పాసు పుస్తకాలను గుర్తించినట్లు అప్పట్లో. సమాచారం దీనిని బట్టి ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బులు ఇస్తేనే పాసు పుస్తకాలు ఇస్తున్నారని, డబ్బు ఇచ్చుకోలేని వారి పాసు పుస్తకాలు కార్యాలయాల్లో మగ్గిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. పాఠశాల పిల్లలకు అవసరమయ్యే సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు.. ఇలా అన్నింటికీ కొంత మంది మండల రెవెన్యూ అధికారులు ధర ఇంత అని నిర్ణయించి లంచం తీసుకుం టున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

**పర్సంటేజీ ప్రకారం..**

ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతికి అంతే లేదు. ఏదైనా అస్తికి సంబంధించిన క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ చేస్తే దానికి విలువలో ఇంత శాతం అంటూ తీసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. పది లక్షల విలువ చేసే భూమి కొంటే కనీసం పదివేల రూపాయల సమర్పించుకోవాల్సిందే! ఈ వ్యవహారం డాక్యుమెంటు రైటర్ల చేతుల మీదుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. వినియోగదారుల నుంచి వీరు తీసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అందజేస్తారు. దానిని సిబ్బంది అంతా పంచుకుం టున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారం చూసుకు నేందుకు రిజిస్ట్రేషన్ సిబ్బంది ప్రత్యేకంగా ఓ మనిషిని నియమించుకుంటు న్నారన్న అరోపణలు కూడా ఉన్నాయి. జిల్లాలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల తీరును గమనించి ఆ శాఖ ఉన్నతాధికారులు సంవత్సర కాలంలో పలువురిని బదిలీ కూడా చేశారంటే ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు అనేకమంది రిజిస్ట్రార్లు పోటీ పడుతున్నారు. ఇందుకోసం ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున లంచాలు బుట్ట చెబుతున్నారు.

**సామాన్యుడికి వణుకే..**

న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కితే రక్షణ అటుంచి పోలీసుల తీరుతో సామాన్యులు వణికిపోతున్నారు. తమకు న్యాయం జరగడం లేదని పలువురు బాధితులు స్పందన కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్న దాఖలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పలువురు బాధితులు చుట్టూ తిరిగి పనులు కాకపోవడంతో తరచూ అక్కడక్కడ ఆత్మహత్యాయత్నం చేస్తున్నారంటే పోలీసులు సామాన్యుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో తెలుస్తోంది. ఫిర్యాదును స్వీకరించేందుకు కూడా లంచాలు అడుగుతున్నారని జిల్లాలో ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఫిర్యాదు నమోదు చేయకుండా ఉండేందుకు కూడా అరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్థాయిని బట్టి లంచం వసూలు చేస్తు న్నారనే విమర్శలు ఉన్నాయి.

**ప్రతి శాఖలో ఇదే తీరు..**

అవినీతి ఏ ఒక్క శాఖకో పరిమితమైందనుకుంటే పొరబాటే. ఆదాయం ఎక్కువ ఉన్న ప్రతి శాఖలో డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. జనావాసాలు పెరుగుతుండటంతో ప్రతి చోట లే అవుట్లు వెలుస్తున్నాయి. వీటి అనుమతి పనులను ప్లానింగ్ విభాగం చూస్తుంది. లే అవుట్ విస్తీర్ణం చూసి, ఎకరాల చొప్పున ఇంత అని తీసుకుంటారు. పొలాలను సర్వే చేసే సర్వేయర్లది మరో లెక్క. డబ్బులను బట్టి సరిహద్దులు మారిపోతుంటాయి. వీరి తీరుతో సరిహద్దు వివాదాల్లో రెండు వర్గాల వారు సతమతమైన సందర్భాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పంచాయతీ కార్యదర్శి నుంచి భూమి కన్వర్షన్ చేసే రెవెన్యూ అధికారుల వరకూ పెద్ద ఎత్తున లంచాలు గుంజుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా ప్లాట్లు వేసిన వారి పై చర్యలు లేవు. ఆరోపణలు వచ్చిన చోట తనిఖీలు కూడా లేవు. జిల్లా నలుమూలల అక్రమ ప్లాట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న నాయి. కొత్తగా ఏర్పడిన బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కూడా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ తూ అక్రమ పద్ధతిలో రియల్ వ్యాపారానికి ద్వారాలు తీస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇక రవాణా శాఖలో దళారులు లేకుండా పని జరగడం దాదాపు అసాధ్యమే! ఇవన్నీ అందరికీ తెలిసి జరుగుతున్న వ్యవహారాలే! ఇలాంటి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపించాలని ప్రజానీకం కోరుతోంది. ఎక్కువ లంచాలు గుంజుతున్న ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలి. అంతేకాకుండా అధికారుల ఆస్తిపాస్తులు పై కూడా సుమోటోగా స్వీకరించి దాడులు చేసి అవినీతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

## లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉద్యాన పరిశోధనా స్థానము, లాం ఫారంలో జూన్ నెల 13 వ తేది (గురువారం) నుండి ఎల్. సి ఎ-625 మరియు ఎల్.సి.ఎ-643 మిరప రకాల ఫౌండేషన్ విత్తనం అమ్మనున్నట్లు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. కె. గిరిధర్ సోమవారం తెలిపారు. వీటిలో ఎల్.సి.ఎ-643 రకము కాయలు బాగా పొడవుగా, లావుగా , అధిక ఘాటు, రంగు కలిగి ఎండిన కాయలు బ్యాడిగ రకం వలె ముడతలు కలిగి ఉంటుంది. ఈ రకము పచ్చిమిరప మరియు ఎండు మిరపకు అనువైన రకాలుగా ఉంటాయని చెప్పారు. ఎల్. సి ఎ-625 అను రకము కాయలు మధ్యస్థ పొడవుతో సన్నగా ఉండి, అధికమైన ఘాటుతో మంచి రంగును కలిగి ఉంటాయి. కోత ఆలస్యమైనప్పటకి కాయ రంగును కోల్పోదు. కాయ నిల్వలో కూడా 2 %-% 3 నెలలు రంగును కోల్పోకుండా ఉంటుంది. బెట్ట ను తట్టుకోగల రకము. ఎద పెట్టి నాటుకోవటానికి మిక్కిలి అనుకూలమైన రకమని చెప్పారు. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానము, లాం ఫారంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు విత్తనము లభ్యత వున్నంత వరకు పొందవచ్చు చెప్పారు. ( రెండవ శనివారం, ప్రతి ఆదివారం శెలవు దినములు). కిలో విత్తనము ధర రూ!! 1,200/-. ఈ సందర్భంగా పరిశోధనా స్థానము ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. కె. గిరిధర్ మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారం నందు మాత్రమే పొందగలరని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లైతే రైతులు వాటిని ఖరీదు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. విత్తనాలు కావలసిన రైతులు : 99898 09554 / 73826 33661 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## యరపతినేని కలిసిన జెడ్పీ చైర్ పర్సన్ దంపతులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సార్వత్రిక ఎన్నికల్లో గురజాల నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన యరపతినేని శ్రీనివాసరావు ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, సురేష్ కుమార్ దంపతులు. సోమవారం మర్యాద. పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## లోకేశ్ రెడ్‌బుక్ రియాలిటీ..

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిపరులైన అధికారుల సంగతి తేలుస్తాం. చట్టానికి లోబడే గట్టిగా బుద్ధి చెబుతాం. దీనిలో రాజీపడే ప్రసక్తే లేదు. పిల్ల సైకోలంతా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గత ఐదేళ్లలో వైకాపా నేతలు ఎన్నో పాపాలు చేశారు. దేవాలయం లాంటి మా కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. అప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా?మాచర్లలో బొండా ఉమా, బుద్ధా వెంకన్నపై దాడి చేసినపుడు, చంద్రబాబు అమరావతి పర్యటనలో ఆయనపై రాళ్లు, కర్రలు వేసి మాది భావ ప్రకటనా స్వేచ్ఛ అని చెప్పి కలరింగ్ ఇచ్చినపుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? బాధ్యత గల సీఎం పదవిలో ఉంటూ మావాళ్లకు బీపీలు రావా?అని జగన్ రెచ్చగొట్టేలా మాట్లాడినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య, కిరణ్, డాక్టర్ సుధాకర్, అమర్‌నాథ్, అబ్దుల్ సలాం వంటి వారి చావుకు కారకులైనపుడు.. తెదేపా నేత చెన్నుపాటి గాంధీపై దాడి చేసి కంటిచూపు పోగొట్టినపుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా?యువగళం పాదయాత్రలో సుమారు 22 సార్లు రాళ్లదాడులు జరిగాయి. జగన్ పాదయాత్ర చేసినపుడు అలా జరిగిందా? అమరావతి రైతులపైనా దాడి చేశారు. అప్పుడు ప్రజాస్వామ్యం ఏమైంది? ఇప్పుడు మీరా మాకు నీతి కబుర్లు చెప్పేది?" అని పట్టాభి మండిపడ్డారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సినీ హీరో, యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం గుంటూరులోని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు టీడీపీ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీడీపీ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయకుడు రాజ్ కిరణ్ మృతి

## నివాళులర్పించిన మాస్ వ్యవస్థాపకులు నాగరాజు



**తెనాలి, మేజర్ న్యూస్ :** గాయకుడు రాజ్ కిరణ్ మృతి బాధాకరమని తెదేపా రాష్ట్ర నాయకులు, మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన గాయకుడు యడ్లపల్లి రాజ్ కిరణ్(55) సోమవారం గుండె పోటుతో మృతిచెందగా తెదేపా రాష్ట్ర నాయకులు, మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు బౌతికాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ రాజ్ కిరణ్ ఆర్కెస్ట్రా ద్వారా అనేక పేద అంద కళాకారులను పరిచయం చేసిన వ్యక్తి రాజ్ కిరణ్ అని సంస్థ ద్వారా ఎంతోమంది పేదలకు అండగా ఉన్నారని,అనేక సేవ కార్యక్రమాలు చేపట్టి ఎంతోమందిని ఆదుకున్నారని తెలిపారు.

## కోలాహలంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** సినీ హీరో, యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం రాజధాని అమరావతిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తుళ్లూరులో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఐటిడిపి నేత నెలనుదిటి చందు నేతృత్వంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు ట్రాక్టర్ ఆటో ర్యాలీతో గ్రామ పురవీధుల్లో బాలకృష్ణ కటౌట్ ను ఊరేగించారు. అనంతరం సినిమా హాల్ సెంటర్ వద్ద బాలకృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకును కట్ చేశారు .పెద్ద ఎత్తున తెలుగు యువత నాయకులు బాలకృష్ణ అభిమానులు అత్యంత ఉత్సాహంతో కేరింతలు కొడుతూ బాలకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. రాబోయే కాలంలో మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.

## మన్నవ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నందమూరి బాలకృష్ణ గారి జన్మదినం సందర్భంగా మన్నవ మోహన కృష్ణ యువసేన ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా నగరంలో మన్నవ మోహన కృష్ణ యువసేన ఆధ్వర్యంలో మన్నవ మోహన కృష్ణ గారి కార్యాలయం వద్ద కేక్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ గారు. ఈ సందర్భంగా మన్నవ మోహన్ కృష్ణ గారు మాట్లాడుతూ... హ్యాట్రిక్ హీరో, హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ లో ఎంతో మందికి వైద్యాన్ని అందించి, ఒక స్ఫూర్తిదాయకంగా అందరి మనస్సులో ఉండిపోయిన వ్యకి బాలకృష్ణగారు అని కొనియాడారు. బాలకృష్ణ గారి పుట్టినరోజు వేడుకలకి అభిమానులు భారీగా హాజరయ్యారు.

## మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ రాజీనామా

**పెదకాకాని, మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ నెంబర్ జాకీర్ తన కోఆప్షన్ పదవి నెంబర్ కి సోమవారం రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లేశ్వరరావుకు అందజేశారు ఈ మేరకు రాజీనామా ఆమోదానికి ఉన్నత అధికారులకు నివేదించినట్లు ఎంపీడీవో మల్లేశ్వరరావు తెలిపారు.

## మండలంలోని వైసీపీ దండుకులపై చర్యలు తీసుకోరా!

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామంలో. సామూహిక హత్యాచారానికి పాల్పడిన యువతని హత్య చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ గత. రెండేళ్ల నాడు నారా లోకేష్ తుమ్మపూడి గ్రామానికి సందర్శించడంతో వైసిపి పార్టీ దుండగులు ముఠా నాయకులు కార్యకర్తలు రాళ్లపై దాడి చేశారని ,వారిపై చర్యలు చేపట్టాలని మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు అధికారులను కోరుచున్నారు. రెండేళ్ల నాడు మండలంలోని తుమ్మపూడి గ్రామంలో అత్యాచారానికి గురైన కుటుంబాన్ని పరామర్శించేందుకు గ్రామానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై వైసీపీ దుండగులు దాడి చేశారని ఆనాటి నుండి ఈనాటి వరకు దుండగులపై చర్యలు చేపట్టలేదని తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అధికారులను కోరుతున్నారు.

# అమరావతిలో శరవేగంగా వాటర్ ప్లాంటు పనులు

## అధికారులకు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ ఐఏఎస్ ఆదేశాలు..



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని అమరాతిలో రాయపూడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రోజుకి కోటి లీటర్ల తాగునీటిని సరఫరా చేసి 10 ఎంఎల్‌డీ సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్మాణ పనులను ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటను నిర్మాణ పనులను సోమవారం కమిషనర్ సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. రాజధానిలోని ఏపీ సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు వివిధ విశ్వ విద్యాలయాలకు సంబంధించి రోజుకు 75 వేల జనాభాకు సరిపడే తాగునీటిని ఈ ట్రీట్‌మెంట్ ప్లాంటు ద్వారా తాగునీటిని సరఫరా చేయను న్నందున నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజధాని నగరంలోని సీడ్‌యాక్సెస్‌రోడ్డు, కరకట్ట రోడ్డుపై 2000 వేలకు పైగా ఉన్న విద్యుత్తు దీపాలకు మరమ్మ తులు పూర్తిచేశామని ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరిం చగా వెంటనే దీపాలను వెలగిం చాలని సూచించారు. అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదార్లపై యుద్ధప్రాతిపదికన జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు. అదేవిధంగా అమరావతి స్మార్ట్ సిటీ పనులను పరిశీలించి శీఘ్రంగా అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులకు ఖచితమైన ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అదనపు కమిషనర్ కట్టా సింహాచలం, ఛీఫ్ ఇంజినీర్లు సీహెచ్ ధనుంజయ, జి.వి.పళ్లంరాజు, పి. శివ ప్రసాద్‌రాజు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెమసానికి కేంద్ర మంత్రి పదవి వచ్చిన సందర్భంగా దేవాలయాల్లో పూజలు



**తాడికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయం నందు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ వ్యక్తి స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు కష్టపడి ఎదిగిన విధానాన్ని ఇప్పటి సమాజంలో యువత స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని కోరినారు. తగనంతరం రాజధాని దీక్షా శిబిరం వద్ద బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దనేకుల హరిబాబు, షేక్ రఫీ, కాశం శెట్టి సదా, కోలికపూడి రమేష్, చింతల లంక నాంచారయ్య, ఎర్ర నరసింహారావు, దనేకుల నాగేశ్వరరావు, కంతేటి అంజయ్య, జొన్నలగడ్డ సదా, పెద్దబ్బాయి, పెద్ది తిరుపతిరావు, కాలారి లక్ష్మీనారాయణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాకాని శివయ్య సేవలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారిని తెలుగుదేశం పార్టీ పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప సోమవారము ఉదయం దర్శించుకున్నారు. శాసనసభ్యులకు ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామవరప్రసాదరావు సాదర స్వాగతము పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు అభిషేకము ప్రత్యేక పూజలు అనంతరము నిత్య కళ్యాణ మండపము నందు ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేయగా, ఆలయ ఉపకమీషనరు దాసర శ్రీరామవరప్రసాదరావు శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినారు.

# గంజాయి విక్రయిస్తే నగర బహిష్కరణ

## గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మంది అరెస్ట్ - సిఐని అభినందించిన డిఎస్పీ రమేష్



**తెనాలి, మేజర్ న్యూస్ :** గంజాయి విక్రయిస్తే నగర బహిష్కరణ చేస్తామని డిఎస్పీ రమేష్ హెచ్చరించారు. పట్టణంలోని బాలాజీరావుపేట వద్ద గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మందిని సోమవారం మూడవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ రమేష్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో గంజాయి కనపడకూడదని ఎమ్మెల్యే మనోహర్ ఆదేశాలు జారీ చేశారని రాబడిన సమాచారం మేరకు త్రీ టౌన్ పరిధిలో దాడులు చేశామన్నారు. కేసులో ప్రధాన నిందితుడు మహ్మద్ షఫీ సత్తార్ వెస్ట్ బెంగాల్ కు చెందిన వాడు గత ఏడాది నుంచి తెనాలిలో ఉంటూ ట్రైలరింగ్ పని చేస్తుంటాడు ఇతను ఒరిస్సా ప్రాంత వాసుల వద్ద నుంచి కొనుగోలు చేసి పొట్లాలు కట్టి తెనాలిలో విక్రయిస్తుంటాడు. పట్టణంలో గంజాయిపై నిఘా ఉందని గంజాయి విక్రయించిన, సేవించిన రౌడీ షీట్ ఓపెన్ చేసి నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. చాకచక్యంగా వ్యవరించిన సిఐ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బందిని అభినందిస్తు న్నానని తెలిపారు. అంతేకాకుండా తమ పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో మూడవ పట్టణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

వినుకొండ, మేజర్‌న్యూస్:పట్టణంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో చదివిన విద్యార్థి ఎస్ మల్లికార్జున రావు ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలు ఆల్ ఇండియా ర్యాంక్ 798 సాధించినందుకు గుడ్ షెఫర్డ్ స్కూల్ యాజమాన్యం సోమవారం అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాస్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నరెడ్డి మాట్లాడుతూ ఎస్ మల్లికార్జునరావు వినుకొండలో రైల్వేపేటలో నివాసముంటున్న శ్రీనివాసరావు మరియు ఎల్లమ్మ దంపతుల కుమారుడని ఆ విద్యార్థి మా పాఠశాల లో 2017 సంవత్సరంలో ఆరవ తరగతిలో చేరారని తెలిపారు.పాఠశాల నిర్వహించేటువంటి పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధిస్తూ 2021 లో పదవ తరగతి పూర్తి చేశారని తెలిపారు.ఆ విద్యార్థి మంచి ప్రణాళికతో చదువుకునేవాడని తెలిపాడు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలలో 24 లక్షల మంది విద్యార్థులు రాశారు అందులో ఆంధ్రప్రదేశ్ నుండి వినుకొండ నుండి ఎస్ మల్లికార్జున 720 మార్కులకు గాను 706 మార్కులు సాధించి ఆలిండియా 798వ ర్యాంకు సాధించారని తెలిపారు.లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక సమస్యలు అడ్డు అని నిరూపించిన విద్యార్థి మల్లికార్జున రావు అని కొనియాడారు.నీట్ ఎగ్జామ్ కి సంబంధించిన రిఫరెన్స్ బుక్స్ మా స్కూలు లైబ్రరీలో అందుబాటులో ఉంచామని కూడా తెలియజేశారు.మరొక డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పడుతామని తెలియజేశారు.విద్యార్థులు ఎప్పుడైతే మంచి ప్రణాళికతో దూర దృష్టితో చదువుతారు వారు లక్ష్యాల్ని చేరుకుంటారని తెలియజేశారు.మా విద్యార్థి వినుకొండ పట్టణానికి,జిల్లాకే గర్వకారణంగా ఆల్ ఇండియా ర్యాంక్ 798 సాధించాడని అందుకు మేము గర్విస్తున్నామని తెలియజేశారు.ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థి మల్లికార్జునరావు,వారి తల్లిదండ్రులను స్కూల్ డైరెక్టర్స్ డాక్టర్ ఇన్నరెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.గజవల్లి ప్రమీల నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,స్కూల్ సిబ్బంది మరియు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## నారా లోకేష్ ను కలిసిన కన్నా నాగరాజు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: మంగళగిరి శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఉండవల్లిలోని తన నివాసంలో గుంటూరు నగర మాజీ మేయర్ సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. నియోజవర్గంలో జరిగిన ఎన్నికలపై లోకేష్ కు వివరించారు.

## మెడికల్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన గుండా నరసింహారావు కుమారుడు గుండా జయ హరీష్ మెడికల్ విభాగం నందు నేషనల్ వైడ్ సూపర్ స్పెషాలిటీ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు విద్యార్థిని సన్మానించారు.ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ ఎంత పట్టుదలతో అఖండ దీక్షతో చదివి హరీష్ ర్యాంకు సాధించడం వినుకొండ కె గర్వ కారణం అన్నారు.ఈకార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ చిన గురునాథం,మోటమర్రి వెంకట నరసింహారావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పెండాల శ్రీనివాసరావు,గట్టుపల్లి శ్రీనివాసరావు,అప్పల రాజా,రెడ్డి వెంకట రత్నం,సన్నిశెట్టి అప్పారావు తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని సన్మానించారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

వినుకొండ, మేజర్‌న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే,సినీనటుడు యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండ టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినుకొండ టిడిపి తరపున బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం చాలా ఆనందంగా ఉంద న్నారు. బాలకృష్ణ అటు సినీరంగంలో ఇటు రాజకీయాలలో రాణిస్తున్నారన్నారు. హిందూపురంలో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి అభిమానులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవాకార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు,తెలుగు యువత నాయకులు బోడెపూడి శంకర్,గోరంట్ల హనుమంతరావు,జరపాల గోవింద నాయక్,మోటమర్రి నరసింహారావు,నక్క నాయక్, హనుమాన్ నాయక్,అశోక్ నాయక్,కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు మోడీతోనే సాధ్యం






వినుకొండ, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి మూడవసారి అధికారం చేపట్టిన సందర్భంగా వినుకొండ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ ఎంవి అప్పారావు ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువు చేయడానికి నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని కొని యాడారు.క్యాబినెట్లో 47 మందిని బలహీనవర్గాలకి చెందిన ఎంపీలకు కేంద్ర మంత్రులు ఇవ్వడాన్ని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలు మోడీ ద్వారానే సాధ్యమని తన మంత్రివర్గంలో ఓబీసీలకు 27,ఎస్సీలకు 10,ఎస్టీలకు ఐదు, మైనారిటీలకు ఐదు ,మొత్తం 72లో 47 బలహీనకు వర్గాలకు మంత్రి పదవు లు కేటాయించడం భారతీయ జనతా పార్టీకే చెందుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే బలహీన వర్గాల పార్టీ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి కవలకుంట జాన్ బాబు,ఓ బి సి జిల్లా జనరల్ సెక్రెటరీ పాలడుగు రాజు,ఈపూరు మండలం అధ్యక్షులు వేమా ఏడుకొండలు,నవల్లిపురం మండలం అధ్యక్షులు పూరేటి పేరయ్య,యువ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ శ్రీహరి రాజు,నూజెండ్ల మండలం విమర్శ అధ్యక్షులు పోరంకి తేజ,పట్టణ ఓబీసీ మోర్చా కంచర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ బాబును సన్మానించిన బొల్లాపల్లి నాయకులు

బొల్లాపల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి నరసరావుపేట నూతన శాసనసభ్యుడిగా ఎన్నికైన చదలవాడ అరవింద బాబుని బొల్లాపల్లి మండలం చక్రాయ పాలెం సర్పంచ్ కేతావతు లక్ష్మా నాయక్ సోమవారం కలిసి సన్మానించారు.ఈ మేరకు లక్ష్మనాయకు అరవింద్ బాబుని నరసరావుపేట పార్టీ ఆఫీసులో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాల్వాతో సన్మానిం చారు. ఆయనతోపా టు మండల బీజేపీ నాయకురాలు లక్ష్మికూడా సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



## నాదెండ్ల మనోహర్ ను కలిసిన బొర్రా

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయదుందుభి మోగించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సత్తెనపల్లి నియోకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు తెనాలిలో జనసేన పార్టీ పిఏసి చైర్మన్, తెనాలి శాసన సభ్యులు నాదెండ్ల మనోహర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నియోజవర్గంలో ఎన్నికల అంశాల గురించి మాట్లాడారు రానున్న రోజుల్లో జనసేన పార్టీ తరపున బలంగా పనిచేయాలని మనోహర్ సూచించారు.



# చంద్రబాబు సంకల్ప బలంతోనే అమరావతికి మంచిరోజులు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చంద్రబాబు సంకల్పబలంతోనే అమరావతికి తిరిగి మంచిరోజులు వచ్చాయని, ఆంధ్రప్రజలు అందరి కలల రాజధాని నిర్మాణం అతిత్వరలోనే పూర్తవుతుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అమరావతి పూర్వవైభవం దిశగా ప్రస్తుతం మొదలైన పనులు రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో పట్టాలెక్కనున్నాయని ఆయన స్పష్టం చేశారు. నవ నగరాలతో నాడు రైతులకు చంద్రబాబు సీఆర్డీఏ తరఫున ఏం వాగ్దానం చేశారో అంతకు మించిన స్థాయిలో అమరావతి 2.0ను సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కూటమి ఘనవిజయం,



ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార ఏర్పాట్లు నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో పనుల్లో

కదలిక సందర్భంగా ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రత్తిపాటి. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, మండలాలలోని 29 గ్రామల పరిధిలో 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎక్కడ ఏం నిర్మించాలనేది సీఆర్డీఏ బృహత్ ప్రణాళికలో స్పష్టంగా ఉందన్న ఆయన... వాటన్నింటి పూర్తితో దేశంలో అతి పెద్ద మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా సీఆర్డీఏ సరికొత్త చరిత్రను లిఖించబోతుందన్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని మించిన అవకాశాల స్వర్గంగా అమరావతి సిద్ధం కానుందన్నారు. ఇదే విషయాన్ని ప్రతిష్టాత్మక ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ మాగజీన్‌లోనూ ప్రస్తావించారని, ప్రపంచం లోనే అత్యంత ఉత్తమమైన 6 భవిష్యత్ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలవబోతుందని అందులో పేర్కొన్నారన్నారు. అయిదేళ్ల వైకాపా, జగన్ గ్రహణం తర్వాత ఇవాళ రాజధాని ప్రాంతం ఆ కలలన్నింటికీ కొత్తరెక్కలు వచ్చాయంటే అందుకు కారణం చంద్రబాబే అన్నారు ప్రత్తిపాటి. మహోద్యమంగా సాగిన అమరావతి రైతుల ఉద్యమంలో కూడా వారంతా జగన్ పోవాలి, తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాజధాని పూర్తవుతుందని వేయి దేవుళ్లను మొక్కారన్నారు. వారి ప్రార్థనలు, అమరావతి శంకుస్థాపన సందర్భంగా చంద్రబాబు తీసుకున్న సంకల్పబలంతోనే ఈరోజు అమరావతి మళ్లీ సగౌరవంగా నిలబడబోతోందని ఆనం దం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

## టీడీపీ శ్రేణుల సంబరాలు



పిడుగురాళ్ల, మెజర్‌న్యూస్: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా పట్టణంలోని 27 వ వార్డు ఇంచార్జ్ తురక నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక శ్రీఆంజనేయస్వామి విగ్రహం వద్ద 101 కొబ్బరికాయలను స్వామి వారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 27 వ వార్డు టిడిపి ఇంచార్జ్ తురక నాగరాజు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, వేముల ఆంజనేయులు, కొల్లి తిరుపతిరావు, ఖలీల్ రామయ్య, ఉన్నం శేషగిరి, చల్ల మల్లయ్య, బత్తుల బుజ్జి, బత్తుల పద్మారావు, బత్తుల శివ పాల్గొన్నారు.

## పరుచూరి శ్రీనివాసరావుకు నివాళులర్పించిన షేక్ కరీముల్లా



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: చిలకలూరిపేట రూరల్ మండలం లోని మద్దిరాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు పెద్దకర్మా కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మధన్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మురుకొండ మల్లి బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పయ్యావుల సాంబశివరావు,పార్టీ నాయకులు రావెళ్ళ రవి కుమార్, చెన్నుపాటి నాగరాజు,మాలెంపాటి శ్రీను తదితరులు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

# కూటమి విజయం కోసం ఎమ్మార్పీఎస్ కృషి

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయం కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేసిందని విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం విజయపురిసౌత్ లో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నర్సారావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నేతలు కృషి చేశారని కొనియాడారు.టీడీపీ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నేతలంతా ఒక తాటిపైకి రావడం హర్షణీయం అన్నారు.కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు ఊరే మార్క్,ఎమ్మార్పీఎస్ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు మాచర్ల రూబెన్, మాచర్ల దానియేలు,బుర్రకథ కళాకారుడు వంకాయలపాటి రామదాసు, బిర్నీడి నాగేశ్వరావు,సిద్దల దానియేలు,కర్రా దానియేలు,ఊరే మధు, గార్ల మల్లయ్య ,మండాది యాకోబు,అన్నారావు, దానయ్య, రమేష్,ఏసోబు,శివ,మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.

వి పి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు



# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను విజయపురిసౌత్ లో టీడీపీ,జనసేన నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ ను కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు.అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సినీ,రాజకీయ రంగాల్లో తనదైనముద్ర వేసుకున్నట్లు చెప్పారు.బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాదిమందికి ఉచిత వైద్యం అందిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,ఆడెపు కోటయ్య, తోటకూర పరమేశ్వరావు సత్తిబాబు,జనసేన



అధ్యక్షుడు రాహుల్,గంటా ధనుంజయ రావు,ఏస్కె మస్తాన్,కట్టారాజు,రామ్ చంద్,పవన్,రాంబాబు, రావుల శ్రీను,అశోక్,నూకరాజు,కృష్ణ,పండు,దూప్ సింగ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రధాని అయిన సందర్భంగా 74కేజీల లడ్డు పంపిణీ





వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది.పట్టణంలోని మెయిన్ బజార్ లోని మద్దు అయోధ్య షాపు వద్ద నరేంద్ర మోడీ పటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి 74 కేజీల బరువు కలిగిన లడ్డు మిఠాయిలు పంచడం జరిగింది.నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలని,ప్రజలంతా సుఖశాంతులతో సంక్షేమ రాజ్యంగా ఏర్పడాలని పట్టణ అధ్యక్షుడు ఆడిటర్ రాఘవులు అన్నారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు సుధా గణేష్ బాబు,గర్రె అనిల్,గర్రె రామచంద్ర రావు,ప్రధాన కార్యదర్శులు కోట వెంకట సుధాకర్,దేసు వెంకట లక్ష్మీనారాయణ,కోశాధికారి దేవత చిన్న నరసింహారావు,మాజీ కౌన్సిలర్ నల్లం శ్రీనివాసరావు,సీనియర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండలో మొక్కులు తీర్చిన తెలుగు మహిళలు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ అద్భుతమైనటువంటి మహత్తరమైనటువంటి విజయదుందుభి మోగించిన వేళ సోమవారం కోటప్పకొండకు మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లిన రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా నియోజకవర్గ అధ్యక్షురాలు అమరా రమాదేవి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి పట్టణ అధ్యక్షురాలు అనిత బాయి మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల కరుణ పట్టణ కార్యదర్శి రాయి పద్మ నియోజకవర్గ అంగన్వాడి కార్యదర్శి ఉదయలక్ష్మి నియోజకవర్గ సభ్యురాలు అనంత వీర కుమారి పట్టణ కమిటీ సభ్యులు అంజలి బషీరుణ్ పాల్గొన్నారు.



# బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో కన్నా లక్ష్మీనారాయణ






సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

ప్రముఖ సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు సందర్భంగా సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అనేక విభిన్నమైన పాత్రలు పోషించి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు పొందిన బాలకృష్ణ భవిష్యత్తులో కూడా మంచి పాత్రలు పోషించి అందరి ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయాల్లో నిస్వార్థమైన ప్రజా సేవ చేస్తూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం పట్టణంలోని ఆదరణ వయోవృద్ధుల ఆశ్రమం మరియు మోల్లమాంబ వయోవృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటప్పకొండ పాలక మండలి సభ్యుడు రాజీనామా

నరసరావుపేట, మేజర్‌న్యూస్

త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం కోటప్పకొండ, నరసరావుపేట మండలం పల్నాడు జిల్లా అయ్యా.. నా పేరు లింగారెడ్డి నేను కోటప్పకొండ దేవాలయం పాలకమండలి సభ్యుడను. మొన్న జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అధికారం రావడం జరిగింది... టీడీపీ, జనసేన, బీజేపీ వారికీ మొదటగా శుభాకాంక్షలు చిన్న వయస్సు నుండి శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి మీద ఉన్న భక్తి వలన స్వామి వారికీ జరిగే తిరునాళ్ళు, పర్వదినాల రోజులలో నేను ఎక్కువ గా స్వామి వారి సేవలు చేస్తూ ఉండేవాడిని 2019 లో వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తరువాత వృత్తి రిత్యా నేను కాంట్రాక్టర్ ని కాబట్టి అక్కడ భక్తులు కు అవసరం అయినా కొన్ని పనులు నేను చేస్తూ ఉండడం జరిగింది.. చివరి సంవత్సర కాలం లో కోటప్పకొండ పాలకమండలి సభ్యులు గా కూడా నాకు స్థానిక శాసన సభ్యులు గారి సహకారం తో ఇవ్వడం జరిగింది. దాని పదవి కాలం రెండు సంవత్సరాలు... నా పదవి కాలంలో ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చెయ్యలేదు.. భక్తులు కు సాధ్యమైనంత వరకు మంచి పనులు చెయ్యడానికి మాత్రమే పని చేశాను..ఇప్పుడు టీడీపీ కూటమి అధికారం లోకి రావడం వలన నేను నా యొక్క పాలకమండలి సభ్యు లు పదవికి రాజీనామా చేస్తున్నాను.దానిని మీరు ఆమోదించ గలరని కోరుకుంటున్నాను నా ఈ పదవి కాలంలో ఎవరైనా భాద పెట్టి ఉంటే దయచేసి నన్ను మన్నించండి... ఎప్పుడు నా వలన ఈ దేవాల యం ఏ చిన్న అవసరం పడిన తప్పకుండ తెలియజేయండి. వెంటనే అందు బాటులోకి వచ్చి నా వంతు ఆలయ అభివృద్ధి కి కృషి చేయగలవాడను..

## జగన్ ప్రభుత్వంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ పై ఎస్పీకి రఘురామకృష్ణ రాజు ఫిర్యాదు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



నరసాపురం మాజీ ఎంపీ, ఉండి శాసనసభ్యుడు కనుమూరి రఘు రామ కరష్ణంరాజు. వైకాపా ప్రభు త్వంలో అతనిపై జరిగిన అమా నుష ఘటనపై సోమవారం గుం టూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యా దు చేశారు. తనపై పోలీస్ కస్టడీ లో జరిగిన హత్యాయత్నానికి బాధ్యులుగా ఐపీఎస్ అధికారి. సిఐడి మాజీ ఛీఫ్ సునీల్ కుమార్ మరో ఐపిఎస్ అధికారి సీతారామా ఆంజనేయులు, అప్పటి సిఐడి అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్. పై ఫిర్యాదు చేశారు. తనకు అయిన గాయాలపై కోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చిన గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రభావతి లను కూడా నిందితులుగా పేర్కొంటూ. రఘురామకృష్ణమరాజు కంప్లైంట్. ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే. తనను చంపేస్తానని పివి సునీల్ కుమార్ బెదిరించారని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# జగన్ కు మద్దతుగా సత్తెనపల్లి ఏఎంసీ ఛైర్మన్ రాజీనామా

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్



దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా పల్నాడు జిల్లా,సత్తనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్, న్యాయవాది పెండెం బాబురావు మీడియాతో మాట్లాడుతూ సామాజిక న్యాయం అందించాలనే మంచి ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నామినేట్ పదవులలో కూడా ఉన్నత వర్గాలకు దీటుగా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో అప్పటి శాసనసభ్యుడు, మంత్రి అంబటి రాంబాబు సౌజన్యంతో సత్తనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా 26 ఫిబ్రవరి 2023న ఒక దళితుడైన పెండెం బాబురావును నియమించటం సత్తనపల్లి మార్కెట్ యార్డ్ చరిత్రలో ప్రథమమన్నారు. 26 ఫిబ్రవరి 2023 నుండి 09 జూన్ 2024 వరకు ఏఎంసీ కమిటీ అనేక తీర్మానాలు చేసింది. పశువుల సంత ఏర్పాటు, రైతులకు ఉపయోగపడే విధంగా కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలని, సత్తనపల్లి పట్టణంలో రైల్వే గేటు వద్ద, ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు వద్ద రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానం చేసి అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా అప్రజాస్వామ్యంగా బిజెపి నాయకుల మద్దతుతో, ఈవీఎంల ట్యాపరింగులతో గెలిచారే తప్ప సక్రమ పద్ధతిలో ఎన్నికలలో గెలవలేదని, ప్రజలందరూ జగన్ వెంటే ఉన్నారని తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి,అంబేద్కర్, జగజీవన్ రావ్ విగ్రహాలకు నివాళు లు అర్పించిన అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్, కమిటీ సభ్యులు జగన్ కు మద్దతుగా నైతికంగా తమ పదవులకు రాజీనామా చేశారు.

# అక్షర భీష్ముడురామోజీరావు ఆయన సేవలు ఎనలేనివి రాష్ట్ర నాయకులు సేకరిముల్లా






చిలకలూరిపేట,మేజర్ న్యూస్

రామోజీరావు సేవలు ఎనలేనివి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్ మల్లా సోమవారం స్థానిక చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు పత్రికా ప్రపంచానికిమార్గదర్శి, అక్షర భీష్ముడు,జీవితాంతం ప్రజల పక్షాన అక్షరాన్ని ఆయుధంగా నిలిపి,ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన స్వర్గీయ రామోజీరావు కి సంతాపాన్ని తెలియజేయు కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించటం జరిగింది. ఈ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ రామోజీరావు మరణం చాలా బాధాకరం,ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నాం అని, సమాజహితం కోసమే అనునిత్యం కష్టపడ్డారు, తెలుగుజాతి కోసం అహర్నిశలు పనిచేశారు అన్నారు. రామోజీరావు ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ. చిత్రపరిశ్రమకు కూడా ఎనలేని సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. తాను నమ్మిన ధర్మం ప్రకారం తాను పనిచేస్తానని, ఎటువంటి ప్రలోభాలకు లొంగనని స్పష్టంగా చెప్పేవారు. రామోజీరావు నిర్మించిన వ్యవస్థలు శాశ్వతం అని, వారు మన మధ్య లేకపోయినా, వారి సేవలు అజరామరంగా నిలుస్తాయని తెలిపారు.రామోజీ రావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అలర్ట్

## స్కూల్స్ రీ ఓపెన్ తేదీలో స్వల్పమార్పు!

పల్నాడు జిల్లా, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు భారీ మెజార్టీతో అధికారం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆయన జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే మరోవైపు వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలోని పాఠశాలలు అదే రోజు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలను ఈనెల 12కు బదులు 13న తెరవాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలల పునః ప్రారంభ తేదీని వాయిదా వేయాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అందులో కోరారు. ఈనెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండడంతో వాయిదా వేయాలని వినతి చేశారు. దీంతో ఏపీలో స్కూల్స్ రీ ఓపన్ తేదీ వాయిదాపడే అవకాశం ఉంది. కాగా రాష్ట్రంలోని పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు దాదాపు 50 రోజుల పాటు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. సెలవుల అనంతరం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి తెరచుకోనున్నాయి. తాజా పరిణామంతో ఒకరోజు తర్వాత అంటే జూన్ 13న స్కూళ్లు తిరిగి తెరచుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలోనూ ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమైన వేసవి సెలవులు జూన్ 11తో ముగియనున్నాయి. జూన్ 12న బదులు తిరిగి ప్రారంభం అవుతాయి.

# అరవిందబాబు గెలుపుతో కోటప్పకొండకు టీడీపీ శ్రేణుల పాదయాత్ర

నరసరావుపేట మేజర్ న్యూస్

అరాచకాలను ఎదురొడ్డి పోరాడిన అరవింద బాబుకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా అండగా ఉండాలని పూజలు చేశారు.

రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచకాలను, అకృత్యాలను ఎదురొడ్డి అరవింద బాబు గెలిచిన నేపథ్యంలో పమిడిపాడు గ్రామ టీడీపీ నేతలు కోటప్పకొండకు పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అరవిందబాబు ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్రను దగ్గరుండి ప్రారంభించారు. పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీని అడ్డుకునే సత్తా ఎవరికీ లేదన్నారు. ప్రజల అండ, కార్యకర్తల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని ఎమ్మెల్యే డా॥ చదలవాడ అన్నారు. పార్టీని ప్రాణంగా భావించే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు.





దేశంలో ఎన్నో పార్టీ లున్నా, ఎంతో మంది నాయకులున్నా.. కార్యకర్తల ఆశీర్వాదంతో నడిచే పార్టీ తెలుగు దేశం మాత్రమేనన్నారు. కార్యకర్తల కష్టానికి ప్రతిఫలం తప్పకుండా దక్కుతుందని, ప్రతి కార్యకర్తకూ అండగా నిలిచి తీరుతానని ఎమ్మెల్యే డా॥ చదలవాడ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నవ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు నగరంలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ. జన్మదిన సందర్భంగా సోమవారం గుంటూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలకి భారీగా హాజరైన అభిమానులు. కేక్‌కట్ చేసి మన్నవ మోహన కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా గుంటూరు నగరంలో మన్నవ మోహన కృష్ణ యువసేన ఆధ్వర్యంలో మన్నవ మోహన కృష్ణ కార్యాలయం వద్ద కేక్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ. కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ హ్యాట్రిక్ హీరో, హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ లో ఎంతో మందికి వైద్యాన్ని అందించి, ఒక స్ఫూర్తిదాయకంగా అందరి మనస్సులో ఉండిపోయిన వ్యకి బాలకృష్ణ అని కొనియాడారు. సినీ రంగంలో, సేవా రంగంలో, రాజకీయ రంగంలో నందమూరి బాలకృష్ణ జైత్రయాత్ర ఇలానే కొనసాగాలని మన్నవ మోహన కృష్ణ అన్నారు. నందమూరి బాలకృష్ణ గారి జన్మదినం సందర్భంగా మన్నవ మోహన కృష్ణ యువసేన ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలకి అభిమానులు భారీగా హాజరయ్యారు.

## బాలకృష్ణ సేవలు అభినందనీయం: గళ్ళా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సేవలు అభినందనీయమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. సోమవారం బాలకృష్ణ 65వ పుట్టినరోజు వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిదిగా హాజరయ్యి కేక్ చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. తొలుత గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో 52వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మర్రిపాటి శ్రీను, గుజ్జనగుండ్లలో 38వ డివిజన్ అధ్యక్షుడు మానం శ్రీనివాస్,36వ డివిజన్ స్థంబాల గురువులో అధ్యర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ నందమూరి వారసుడిగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నటసింహంగా బాలకృష్ణ గుర్తింపు సాధించుకున్నారు. ఆయనను అభిమానులంతా ప్రేమగా బాలయ్య, ఎన్‌బీకే అని పిలుచుకుంటారు. ఒకవైపు హీరోగా, మరోవైపు రాజకీయ నాయకుడిగా ఎన్నో విజయాలను చూశారు బాలకృష్ణ. 100కు పైగా సినిమాల్లో నటించిన బాలయ్య ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీకి ప్రత్యేకంగా అభిమానులు ఉన్నారు. ఈ ఏడాది బాలయ్యకు ఎంతో ప్రత్యేకం. హిందూపూర్ ఎమ్మెల్యే గా, ఇటు బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రతి పేదవాడికి బాసటగా నిలిచారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర, నిమ్మల శేషయ్య, మానం పద్మ శ్రీ, ఈరెంటి వర ప్రసాద్, మన్నెం శివ నాగ మల్లేశ్వరావు (మల్లి) తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 32వ డివిజన్ బ్రాడీపేటలో దేశంలో, రాష్ట్రంలో ఎన్.డి.యే ప్రభుత్వం విజయం సాధించిన సందర్భముగా మార్వాడి సోదరుల ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ వేడుకలకు ముఖ్య అతిదిగా హాజరయ్యి కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

## భువనేశ్వరి లోకేశ్‌ను కలిసిన అరవిందబాబు దంపతులు

నరసరావుపేట, మేజర్‌న్యూస్: అండగా నిలిచినందునే గెలిచామని తెలిపిన ఎమ్మెల్యే అరవింద్ బాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే అవకాశం నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో మాత్రమే సాధ్యమైందని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాసంలో నారా భువనేశ్వరి, నారా లోకేశ్‌లను కుటుంబంతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని శాసనసభకు పంపించే ఘనత నారా చంద్రబాబు నాయుడిది, తెలుగుదేశం పార్టీది మాత్రమేనన్నారు. జీవితాంతం ప్రజల కోసం అలుపెరుగక పని చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని తెలిపారు.





## జగన్ ముఠా మింగిన ప్రతి పైసా కక్కించి తీరుతాం:జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్‌న్యూస్: అయిదేళ్లుగా అడ్డుఅదుపూ లేని దోపిడీతో జగన్ రెడ్డి ముఠా మింగిన ప్రతిపైసా కక్కించి తీరతాం అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జగన్ రెడ్డి ముఠా దోపిడీపై ఎమ్మెల్యే జీవీ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు తాడేపల్లి నుంచి బయటకు దారి తీసే ప్రతిమార్గంలో పోలీసులు నిశితంగా నిఘా పెట్టాలని సూచించారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వైకాపా దొంగలు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారన్న సమాచారం నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరన్నారు. ఇసుక,మద్యం సహా వైకాపా ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి,అక్రమాలపై సరైన రీతిలో విచారణలు జరిపించాలని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్ర బాబుకు విజ్ఞప్తి చేశారు. జ్యూడిషియల్ కమిషన్లు, ప్రత్యేకదర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి అందర్నీ బోనులో నిలబెట్టలని కోరారు. మరీ ముఖ్యంగా సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనర్‌గా పని చేసిన విజయ్‌కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి సొంత పత్రికకు వందల కోట్ల ప్రకటనలు, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా ఐప్యాక్, అనుకూల మీడియా సంస్థలు, వ్యక్తులకు అక్రమంగా మళ్లించిన వందల కోట్ల రూపాయల లావాదేవీలపై ప్రత్యేకదృష్టి పెట్టాలనిజీవీ ఆంజనేయులు కోరారు.

## ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును కలిసిన మాచవరం ఆర్యవైశ్యులు



మాచవరం మేజర్‌న్యూస్: ఈరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని అలాగే గురజాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా రావాలని ప్రజలందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు మిర్చి వ్యాపారి చిట్టిప్రోలు నరసింహారావు అన్నారు. సోమవారం గుంటూరులోని యరపతినేని నివాసంలో ఆయన్ని కలిసి ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాసరావు ఊటుకూరు సత్యనారాయణ బచ్చు సురేష్ లగ్గరపు వెంకటేశ్వర్లు చింత సాంబయ్య కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఆర్యవైశ్యులకి ఎమ్మెల్యే యరపతినేని ధన్యవాదాలు తెలియజేశారు.